మంచి ప్రవర్తన కొరకు మీ మధ్యమంచి పోటీ వాతావరణం ప్రోత్సహించడం కొరకు ఆయన ఈ స్వర్గాలను మరియు భూమిని సృష్టించాడు.

హజ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా™

జకత్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా® ద్వారా ఏర్పాటు చేయబడి, నిర్వహించబడుతోంది.

జకత్ హౌస్, డి2, ఒఖ్లా విహార్, జామియా నగర్, న్యూఢిల్లీ, 110025(ఇండియా)

hajfundofindia@zakatindia.org ●www.zakatindia.org/HajFund.html

పాలసీ స్టేట్మెంట్

1. వయస్సు, లింగం లేదా ఇతర ఎలాంటి గుర్తింపు కలిగిన ఏ భారతీయ ముస్లిం అయినా, అతని లేదా ఆమె పేరిట లేదా ఇతర ఏ భారతీయ ముస్లిం పేరిట అయినా సరే హజ్ ఫండ్ ఆఫ్ ఇండియాలో హజ్ అకౌంట్ ప్రారంభించడానికి స్వాగతించబడతారు.

వివరణ: ఈ ఆర్టికల్ లో, 'భారతీయులు' అనే పదానికి భారతీయ సాధారణ చట్టాల ద్వారా అర్థం చేసుకోబడే నాన్ – రెసిడెంట్ ఇండియన్స్ కూడా చేర్చబడ్డారు.

2. ఏ వ్యక్తి పేరిట అయితే హజ్ అకౌంట్ తెరవబడుతుందో ఆ వ్యక్తిని హజ్ ఖాతాదారుడు (హెచ్.ఎ. హెచ్)గా పేర్కొనబడుతుంది.

3. ఏ వ్యక్తి అయితే (హెచ్.ఎ.హెచ్ కాకుండా) హజ్ అకౌంట్లో డబ్బును డిపాజిట్ చేస్తాడో ఆ వ్యక్తి హజ్ అకౌంట్ డిపాజిటర్(హెచ్.ఎ.డి)గా పేర్కొనబడుతుంది.

4. హెచ్.ఎ.హెచ్ లేదా హెచ్.ఎ.డి ద్వారా రూ.1000(వెయ్యి రూపాయలు మాత్రమే) లేదా అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేయడం ద్వారా ఒక హజ్ అకౌంట్ ప్రారంభించవచ్చు.

5. హజ్ అకౌంట్లో, రెగ్యులర్ గా( ప్రతినెలా సిఫారసు చేయబడుతోంది) హెచ్.ఎ.హెచ్ లేదా హెచ్.ఎ.డి ఎంచుకున్న దాని ప్రకారం రూ.1,000, 2,000,3,000,4,0000 , 5,00000 లేదా 1,000 యొక్క గుణిజంగా ఉండే ఏ మొత్తాన్ని అయినా కూడా డిపాజిట్ చేయవచ్చు.

6. హజ్ అకౌంట్లో 101,000(అమల్లో ఉన్న ధరల సూచిక, హెచ్.ఎ.హెచ్ ద్వారా హజ్ యాత్ర చేయడానికి అయ్యే కనిష్ట మొత్తం వంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని జడ్.ఎఫ్.ఐ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు ఈ మొత్తాన్ని మార్చవచ్చు.)లేదా అంత కంటే ఎక్కువ పోగైన తరువాత, హజ్ యాత్ర చేయడం కొరకు, అతడు లేదా ఆమె అకౌంట్లో రూ. 1,000 ఉంచి అతడు లేదా ఆమె రూ.

100,000(లక్ష రూపాయలు లేదా వంద వేలు) లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని, హజ్ అకౌంట్ నుంచి విత్ డ్రా చేసుకోవచ్చు.

* 'హజ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా' అనేది జకత్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా యొక్క ట్రేడ్ మార్క్

హజ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా

7. ఈ సమయంలో,హెచ్.ఎ.హెచ్, హెచ్.ఎఫ్.ఐ యొక్క ప్రక్రియలను పూర్తి చేసిన తరువాత, హెచ్.ఎఫ్.ఐ అటువంటి మొత్తాన్ని హెచ్.ఎ.హెచ్ లేదా సెంట్రల్ హజ్ కమిటీ ఆఫ్ ఇండియా లేదా ఇండియన్ స్టేట్ హజ్ కమిటీ మొదలైన వాటి పేరిట విడుదల చేస్తుంది.

8. హజ్ అకౌంట్ తెరిచి ఉంచడం కొరకు కనీసం రూ. 1,000 క్రెడిట్ బ్యాలెన్స్ అకౌంట్లో ఉండాలి.

9. హెచ్.ఎ.హెచ్ హజ్ నిర్వహించిన తరువాత కూడా, హెచ్. ఎ.హెచ్ లేదా హెచ్.ఎ.డి యొక్క ఎంపికకు అనుగుణంగా డిపాజిట్లను పొందడం కొరకు అతని లేదా ఆమె  యొక్క హజ్ అకౌంట్ కొనసాగించవచ్చు.

10. హెచ్.ఎ.హెచ్ యొక్క హజ్ అకౌంట్లో ఈ దిగువ పేర్కొన్న విధంగా క్రెడిట్ బ్యాలెన్స్ అధిగమించిన తరువాత:

    (ఎ) రూ. 121,000 హెచ్.ఎఫ్.ఐలోని అతని/ఆమె యొక్క క్రిట్ బ్యాలెన్స్ ఉపయోగించుకొని ఇంకా హజ్ యాత్ర చేయని హెచ్.ఎ.హెచ్

    (బి) రూ. 21,000 -హెచ్.ఎఫ్.లోని అతని/ఆమె యొక్క క్రెడిట్ బ్యాలెన్స్ ఉపయోగించుకొని హజ్ యాత్ర చేసి హెచ్.ఎ.హెచ్ ల విషయానికి వస్తే షరియత్ అనుకూలంగా ఉండే వ్యక్తిగత వినియోగం కొరకు అతడు లేదా ఆమె గరిష్టంగా రూ.20,000 వరకు విత్ డ్రా చేసుకోవచ్చు.

అమల్లో ఉన్న ధరల సూచిక మొదలైన అంశాలపై ఆధారపడి జడ్.ఎఫ్.ఐ యొక్క బోర్డు ఆఫ్ ట్రస్టీలు వారి యొక్క విచక్షణ ఆధారంగా ఈ పేర్కొనబడ్డ మొత్తాలను మార్చవచ్చు.

11. ఏ పరిస్థితుల్లోనైనా పైన ఆర్టికల్ 6,7 లేదా 10పేర్కొన్న విధంగా హజ్ ఫండ్ యొక్క మొత్తం పెరిగినట్లయితే, అటువంటి మొత్తాన్ని లేదా అందులో కొంత మొత్తాన్ని హెచ్. ఎ.హెచ్ లేదా హెచ్.ఎ.డి తిరిగి డిపాజిట్ చేయవచ్చు, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ వాయిదాల రూపంలో తిరిగి చెల్లించేందుకు అతడు/ఆమె స్వాగతించబడతారు.

12. (ఎ)ఏ సమయంలోనైనా హెచ్.ఎఫ్.ఐలోని గ్రాస్ క్రెడిట్ బ్యాలెన్స్ ఉపయోగించుకునే స్వేచ్ఛను జడ్.ఎఫ్.ఐ కలిగి ఉంది (అటువంటి మొత్తంలో 50శాతం మించకుండా ఉన్నంత వరకు)

(i) జడ్.ఎఫ్.ఐ యొక్క మెమరాండం ఆఫ్ అసోసియేషన్ కు అనుగుణంగా పేదవారు లేదా అవసరం ఉన్నవారి యొక్క సంక్షేమం కొరకు,లేదా

(ii) ఉలేమా/ముఫ్తీలతో సంప్రదించిన తరువాత షరియత్ అనుకూల పెట్టుబడుల కొరకు

(బి) అటువంటి పెట్టుబడుల ద్వారా అభించే ఆర్థిక లబ్ధిని జడ్.ఎఫ్.ఐ యొక్క మెమరాండం ఆఫ్ అసోసియేషన్ కు అనుగుణంగా పేదవారు లేదా అవసరం ఉన్నవారి సంక్షేమం కొరకు వినియోగించబడుతుంది.

(సి) ఇటువంటి పెట్టుబడుల ఫలితంగా ఏమైనా అసౌకర్యాలు ఏర్పడినట్లయితే, అటువంటి నష్టాలను జడ్.ఎఫ్.ఐ అంతర్గతంగా సర్దుబాటు చేసుకుంటుంది మరియు వాటిని హెచ్.ఎ.హెచ్ అటువంటి నష్టాలను భరిస్తానని పేర్కొన్నప్పుడు మినహా, ఎటువంటి పరిస్థితుల్లో హెచ్.ఎ.హెచ్ కు బదిలీ చేయబడదు.

హజ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా

13. భద్రత మరియు గోప్యతకు సంబంధించిన అన్ని ప్రక్రియలను పూర్తి చేసిన తరువాత మరియు ఆన్ లైన్ వినియోగం కొరకు జడ్.ఎఫ్.ఐను అభ్యర్థిస్తూ దరఖాస్తు పెట్టుకున్న తరువాత, ఏ సమయంలోనైనా హెచ్.ఎ.హెచ్ తన ఆన్లైన్ అకౌంట్ యాక్సెస్ చేసుకునే హక్కును కలిగి ఉంటాడు.

14. ఐ.హెచ్.ఎఫ్ యొక్క పరిమితులు, జడ్.ఎఫ్.ఐ వెబ్ సైట్లలో ప్రదర్శించబడతాయి.

15. ఉపయోగించుకునేవారికి మరింత అనుకూలంగాను మరియు షరియత్ కు మరింత అనుకూలంగా దీనిని తీర్చిదిద్దేందుకు సలహాలు ఆహ్వానించబడుతున్నాయి.